సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 2 డిసెంబర్ 2023 : పేజీలు 11

## చంద్రబాబును కలిసిన మదనపల్లి తెదేపా నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అక్రమ కేసుల అనంతరం మొదట సారిగా తిరుమలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మదనపల్లెకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం మాజీ శాసనసభ్యులు,ఇంఛార్జ్ దొమ్మల పాటి రమేష్,

మిగతా 2లో

## నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్. జగన్



### - మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబు

**నిమ్మనపల్లి,మేజర్ న్యూస్ :** నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబునిచ్చారు.శుక్రవారం నిమ్మనపల్లె మండలం,వెంగంవారిపల్లి గ్రామ సచివాలయంలో "వైఏపీనీడ్స్ జగన్" (ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకుకావాలి) ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, ప్రజలు సమక్షంలో సచివాలయ డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ఈ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అనునిత్యం ప్రజాశ్రేయస్సుకై పరితపిస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. అనంతరం మండల జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. మండ లంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల కన్వీనర్ సదాశివ రెడ్డి,జడ్పీటీసీ ఆర్.ఎల్. రమణా రెడ్డి,ఎంపీపీ నరసింహులు, సింగల్ విండో చైర్మన్ రెడ్డి శేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ జయప్రకాష్, సర్పంచ్ నవీన్, ఎంపీటీసీలు,పంచాయతీ సర్పంచ్ లు మధు,నరేంద్ర, శశిధర్,చంద్ర,దొర,ఉషారాణి, చెన్నారాయుడు, ఎంఎల్ఓ మౌలాలి,పంచాయతీ నాయకులు,గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్స్,మండల నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

### నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా

# పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

**-రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులను వందశాతం పరిష్కారానికి చర్యలు తీసుకోండి**

**- కలెక్టర్ గిరీష పిఎస్**

**-చేర్పులు, తొలగింపుల ఓటర్ల జాబితా రాజకీయ పార్టీలకు ఇవ్వాలి**

**-రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ నెల 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు, 18-19 యువఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియా లో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎస్డిసి శ్రీలేఖ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఫారం 9, 10, 11, 11ఏ ద్వారా కొత్త ఓటర్ల నమోదు,

మిగతా 2లో

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి : ఎమ్మెల్యే రాచమల్లు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :**పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచకపోతే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శానిటేషన్ అధికారులు, సిబ్బంది కి తెలిపారు. ప్రధాన కాలువలు చిన్నచిన్న కాలువల్లో పూడికలు తీసి దోమల బెడద లేకుండా చేయాలని ప్రజలఆరోగ్యాన్ని కాపాడాలని పారిశుధ్య సిబ్బంది శానిటేషన్ సెక్రటరీలకు అధికారులకు ఆయన సూచించారు. గురువారం మున్సిపల్ గాంధీపార్కులో శానిటేషన్ అధికారులు సచివాలయ సెక్రటరీలు అధికారులతో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు వైస్ చైర్మన్ బంగారు బంగారు ముని రెడ్డి ఓబుల రెడ్డి ఆయిల్ మిల్లు కాజా గడసపాటి లక్ష్మీదేవి సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడుతూ కార్మికుల పైన అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు తాముఎక్కువగా చదివామని తాము శానిటేషన్ పనులు తమవి కావని ఆ ఆలోచనలో ఉన్నారన్నారు గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలోని శానిటేషన్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి 20 ఒక రోజు ధర్నాలు కూడా చేశారన్నారు అయితే ప్రభుత్వం ప్రత్యేక జీవో ఒకటి విడుదల చేసింది అన్నారు తప్పనిసరిగా శానిటేషన్ సిబ్బంది సెక్రటరీలు పర్యవేక్షించాలని జీవోలో పేర్కొన్నారు అన్నారు ముఖ్యంగా ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు కాలువల్లో అడుగున ఉంటుందని దాన్ని తీసే విధంగా కార్మికులు పనిచేయాలన్నారు అందరూ పనిచేయడం లేదని తాము చెప్పడం లేదని కొంతమంది మాత్రమే హాజరు వేయించుకొని ఇంటికి వెళ్ళిపోతున్నారు అన్నారు వ్యక్తిగతంగా ఎవరి మీద తమకు ద్వేషాలు లేవన్నారు దోమల నివారణకు చర్యలు

మిగతా 2లో

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థుల ర్యాలీ

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఆదిత్య డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కృషి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, వైద్య సిబ్బంది, ప్లకార్డులతో స్థానిక జ్యోతి బస్టాండ్ లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కిరణ్, హసీనా, ఎల్టి లక్ష్మీకాంత్, రియాజ్, కృషి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, ఓఆర్ డబ్ల్యు భారతి, మంజుల, ఉమాదేవి, గంగరత్నం, వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చిట్వేలి మండలంలో నాడు నేడు పనులు అర్థాంతరం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిషాత్మకంగా ప్రవేశపెట్టి విద్య వ్యవస్థను కార్పొరేట్ స్థాయికి దీటుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో అమ్మబడి మొదలుకొని అనేక రకాలుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తూ ఉంటే చిట్వేలి మండలంలో శరఘాతంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి .ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు అవుతూ ఉంటే ఇంతవరకు ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడం అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ లోపమా అర్థం కావడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.మైలపల్లి పంచాయతీ రాజారెడ్డి ఎస్టీ కాలనీలో నాడు నేడు పనులు తక్కువ స్థాయిలో జరిగాయని అలాగే అనుంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తికాక అర్ధాంతరంగా పనులు నిలిచిపోవడం రాజు గుంట పాఠశాలలో కూడా పనులు జరగడం లేదని అలాగే పోలోపల్లి ఉన్నత పాఠశాల వెంకటరాజు పల్లి లాంటి పాఠశాల కూడా పనులు పూర్తి కాలేదని అందుకు ప్రభుత్వం నుండి నిధులు రావాల్సి ఉందని తెలియజేశారు పనులు . అర్ధాంతరంగా నిలిచిపోయిన నట్లు విశ్వసనీయ సమాచారము. సంబంధిత ప్రభుత్వ అధికారిని వివరణ అడగగా ప్రస్తుతం నాడు నేడు పనులు ప్రభుత్వం నుండి నిధులు రావాల్సి ఉందని ఇప్పుడు జరిగిన పనులలో ఏవైనా మిగిలిపోయి ఉంటే ఫస్ట్ ఫ్లేస్ లో మిగిలిన డబ్బులను మిగతా వాటికి ఉపయోగించడం జరుగుతుందని మండల స్థాయి నుండి డీఈఓ గారికి పంపించడం జరిగిందని వచ్చిన వెంటనే మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు .అలాగే మిగిలిన పనులు పూర్తి కావడానికి కావలసిన ఫండ్స్ ఎంత కావాలో ప్రభుత్వం అడగడం జరిగిందని నివేదికను పంపించామని ఆదేశాలు వచ్చిన వెంటనే అన్ని పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న ఫేస్ లో పాఠశాలల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి నిధుల విడుదల చేసి పనులు పూర్తి చేయడంలో సహకరిస్తారని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## రబి సీజన్లో చేపట్టాల్సిన అంశాలపై సమీక్ష



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి యర్రగుంట్ల, వీరపునాయుని పల్లె మండలాల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయ సంచాలకులకు ఈ క్రాప్ బుకింగ్ మరియు ప్రస్తుత రవి సీజన్లో చేపట్టవలసిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్‌కు సంబంధించిన ఈక్రాప్ బుకింగ్ యాప్ అందుబాటులోనికి వచ్చినందున వెంటనే సాగులో ఉన్న పంటలను ఈక్రాప్ యాప్ నందు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వ్యవసాయ సహాయకులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటూ కోత కోసిన పంటను జాగ్రత్తగా నిల్వ ఉంచుకునే విధానాన్ని అవగాహన కల్పించాల్సిందిగా తెలియజేశారు. అనంతరం గ్రామ పరిధిలో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈక్రాప్ యాప్ నందు పంట నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ క్రాప్ లో వివరాల నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అయిన పంటల బీమా అయినా పంట నష్టపరిహారం కనీసం మద్దతు ధర మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికీ అర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విరప నాయన పల్లె మండల వ్యవసాయ అధికారి శ్యాంబాబు, కమలాపురం హబ్ వ్యవసాయ అధికారి రవికుమార్ రెడ్డి, రెండు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుకాల పూజలు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు శంకరయ్య స్వాములవారు భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో, నిమ్మకాయ, దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజ విశిష్టతను భక్తులకు వివరించి, భక్తులందరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి : ఎమ్మెల్యే రాచమల్లు

**(మొదటి పేజీ తరువాయి)**తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు పెద్ద పెద్ద నగరాల్లో తాడిపత్రిలో శానిటేషన్ ఏ విధంగా పనిచేస్తుందో గమనించాలన్నాలో అన్నారు నివేదికలు తెప్పించుకోవాలన్నారు పొద్దుటూరులో పరిశుద్ధానికి మెరుగుపరిచేందుకు ఎన్ని నిధులు అయినా ఇచ్చేందుకు ప్రభుత్వము ఎమ్మెల్యే మున్సిపాలిటీ సిద్ధంగా ఉన్నారన్నారు శానిటేషన్ సెక్రటరీలకు అవగాహన శిక్షణ లేకపోవడంతో ఇబ్బందిగా ఉందన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజమౌళి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వరద వర్గీయులు మున్సిపల్ చైర్మన్గా పనిచేశారన్నారు వారి హయాంలో పారిశుద్ధంపై ఏరోజు చర్యలు తీసుకోలేదన్నారు కేవలం రాజకీయంగా గెలుపు కోసమే పని చేశారన్నారు వారానికి మూడు రోజులు పూడికలు తీయించాలన్నారు ప్రతి వార్డులను కాలువలపై బండలు ఏర్పాటు చేశారని బండలువాటిని కూడా తొలగించాలన్నారు అవసరమైన స్ప్రే మెషిన్లు ప్యాకింగ్ మిషన్లు మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేయించి కౌన్సిల్లో రాద్యుకేషన్ చేయిస్తామన్నారు ఎవరైనా శానిటేషన్ సెక్రటరీలో మాది ఈ పని కాదని తాను చేయలేము అని అనుకుంటే వెంటనే రిజైన్ చేసి వెళ్ళిపోవాలన్నారు ప్రతిరోజు తాను మున్సిపల్ చైర్మన్ సిబ్బంది పనితీరును గమనిస్తామన్నారు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ గతంలో శానిటరీ సెక్రటరీ జీవో పైన కోర్టు కూడా వెళ్ళింది అన్నారు ఆమె సరిగా పనిచేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే రాచమల్లు వెంటనే స్పందిస్తూ ఆమెకు మేము జారీ చేసి చర్యలు తీసుకోండని కమిషనరుకు తెలిపారు జీతం కూడా నిలపమని తెలిపారు ఆర్ డి కి ఫిర్యాదు చేయాల్సిందిగా ఆయన సూచించారు పోరెడ్డి నరసింహారెడ్డి కాకర్ల నాగశేష రెడ్డి దర్శపాటి లక్ష్మీదేవి నూరి పాతకోట వంశీధర్ రెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఇర్ఫాన్ భాష పిట్ట బాలాజీ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు పాల్గొన్నారు

## చంద్రబాబును కలిసిన మదనపల్లి తెదేపా నాయకులు

**(మొదటి పేజీ తరువాయి)**మాజీ శాసనసభ్యులు షాజహాన్ బాషా,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, దొమ్మలపాటి యశస్విరాజ్,మాజీ జెడ్పిటిసి అధ్యక్షులు వెంకటరమణ,రాజశేఖర్,రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాటకొండ మధుబాబు, కార్యాలయ కార్యదర్శి పూల మురళి,ప్రతాప్ తదితరులు చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.అనంతరం చంద్రబాబు నాయుడు తో కలసి దైవదర్శనం చేసుకున్న వారిలో మాజీ శాసనసభ్యులు రమేష్ మధుబాబు తదితరులున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో చంద్రబాబు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.

## దోమల బెడద లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి : ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్** స్థానిక మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచకపోతే కఠినచర్యలు తప్పవని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాదరెడ్డి శానిటేషన్ సిబ్బందికి హెచ్చరించారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ గాంధీ పార్కులో శానిటేషన్ అధికారులు సచివాలయ సెక్రటరీలు అధికారులతో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. చిన్నచిన్న కాలువల్లో పూడికలు తీసి దోమల బెడద లేకుండా చేసి ప్రజలఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, వరికూటి ఓబులరెడ్డి, ఆయిల్‌మిల్లు ఖాజా, గరిపాటి లక్ష్మీదేవి, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల పైన అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు తాము ఎక్కువగాచదివామని తాము శానిటేషన్ పనులు తమవికావన్న ఆలోచనలో ఉన్నారన్నారు. అయితే ప్రభుత్వం ప్రత్యేక జీవో ఒకటి విడుదల చేసింది. అన్నారు. తప్పనిసరిగా శానిటేషన్ సిబ్బంది. సెక్రటరీలు పర్యవేక్షించాలని జీవోలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది, అధికారులు , జింకా విజయలక్ష్మి, పోరెడ్డి నరసింహారెడ్డి, నూరి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, పిట్టా బాలాజి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

**(మొదటి పేజీ తరువాయి)**ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 2, 3 శని ఆదివారంలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. బల్క్ గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్వోలతో మాట్లాడుతూ.... ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రేపు ఎల్లుండి శని ఆదివారాలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ముసాయిదా ఓటర్ల జాబితా పై బిఎల్ఓలతో ప్రత్యేక శిబిరం నిర్వహించాలన్నారు. అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల నిమిత్తం అందిన దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణతో ఉపాధికి దరఖాస్తులు..

**- నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బారాంరెడ్డి..**



**కడప మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకంలో వంద దినాలు పూర్తి చేసుకున్న కుటుంబంలోని యువతకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధికి దరఖాస్తు చేసుకోవాలని కడపలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు డి డి ఈ జి కే వై సీడాఆఫ్ సౌజన్యంతో ఉన్నతి పథకంలో భాగంగా .నాలుగు నెలల కాలవ్యవధిలో ఉచితంగా ఎలక్ట్రానిక్స్ రంగం ,కంప్యూటర్ హార్డ్వేర్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, ఐటి సెక్టార్ రంగంలో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సులలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ కోర్సులతోపాటు బేసిక్ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ సమయంలో అదనంగా ఇస్తున్నట్టు తెలిపారు .శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయాలు యూనిఫామ్ కూడా అందజేస్తామన్నారు శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్ తో పాటు అర్హతను బట్టి ప్రైవేటు సంస్థల్లో మంచి జీతంతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు 18 నుంచి 32 సంవత్సరాల యువతకు జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కడపలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్9063082227 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## ఓటర్ నమోదు క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**కలికిరి మేజర్ న్యూస్ :** రెండు రోజులపాటు కలికిరి మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ భాగ్యలత కోరారు. కలికిరి మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాల నందు ఈ శనివారం మరియు ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు బిఎల్ఓలు అందరు స్పెషల్ క్యాంపెయిన్ డే ను నిర్వహించి, సదరు శిబిరం నందు 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయటం, చనిపోయిన వారిని జాబితా నుండి తొలగించడం మరియు ఓటరు జాబితా నందు మార్పులు చేయటం జరుగును. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం ట్రంక్ రోడ్ వద్ద ద్వి చక్ర వాహన చోదకుడు నాసిర్ (17) బైక్‌పై వెళుతూ అదుపు తప్పి కిందపడటంతో నాసిర్‌పై అదే దారిలో వెళుతున్న బస్సు ఢీ కొనడంతో తలకు తీవ్రగాయం కావడంతో నాసిర్ అక్కడిక్కడే మృతి చెందాడు. పుంగునూరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు మదనపల్లె నుంచి కడపకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయాచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాయచోటి పట్టణం మహబూబ్ నగర్ వీధికి చెందినవాడని, ద్విచక్ర వాహన మెకానిక్ గా పని చేస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలియజేశారు. ప్రమాద సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ యస్ ఐ రఫీ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా లారీలు, ట్రక్కులు, భారీ వాహనాలు విపరీతమైన వేగంతో వస్తున్నాయని, భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 44 లక్షలు విలువచేసే 200 మొబైల్ ఫోన్లు రికవరీ : డిఎస్పీ చైతన్య



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా: రాజంపేట పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పీ చైతన్య పాత్రికేయుల సమావేశం. నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 44 లక్షలు విలువచేసే 200 మొబైల్ ఫోన్లు రికవరీ.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఒకటిన్నర కోటి విలువ చేసే 774 మొబైల్ లని రికవరీ చేసినట్లు తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి అపరిచితుల వద్ద బిల్లులు లేని సెల్ ఫోన్లు కొనుక్కోవద్దని అన్నారు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన ఫోన్లను అందించాము అన్నారు అన్నమయ్య జిల్లాలో మొబైల్ ఫోన్ పోతే 8688830012 నెంబర్ కి వాట్సాప్ లో ఫిర్యాదు చేయాలని అన్నారు ఈ సమావేశంలో రాజంపేట పట్టణ సిఐ మద్దయ్య ఆచారి, రాజంపేట రూరల్ సిఐ మంజునాథ రెడ్డి, పట్టణ ఎస్ఐ లక్ష్మిప్రసాద్ రెడ్డి, సైబర్ సెల్ ఎస్సై బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌక దుకాణాలకు సకాలంలో సరుకులు అందించాలి

**- అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ పి శివరామమూర్తి**



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పౌరసరఏ ్రాల శాఖ గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి.శివరామ మూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలకు సరఫరా చేయు నిత్యవసర వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులను చౌక దుకాణాలకు సకాలంలో పంపిణీ చేయాలని గోదాము ఇంచార్జ్ మల్లికార్జున బాబుకు ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేకంగా తయారు చేయబడిన పోషకాలు ఉన్న బియ్యము,కంది బేడలు మరియు పామాయిల్ మాత్రమే ఇవ్వాలని సూచించారు.అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం గోదాములో నిల్వ చేయబడిన నిత్యవసర వస్తువుల దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గోదాము ఇన్చార్జి మల్లికార్జున బాబు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో భక్తి శ్రద్ధలతో గౌరిపూజ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం ఘనంగా గౌరీ పూజ నిర్వహించారు. అమ్మవారిని కొలువుదీర్చి పసుపు, కుంకుమ, దీపాలు, నైవేద్యంతో మహిళలు అర్చించారు. కర్పూల హారతులు ఇచ్చి తమ కోరికలు నెరవేర్చమని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు గౌరీపూజ చేయడం వల్ల కలిగే శుభాలను భక్తులకు వివరించారు. శనివారం గౌరీదేవి అమ్మవారిని నిమజ్జనం చేయనున్నారు. పూజా కార్యక్రమానంతరం భక్తులకు ప్రసాద వినియోగం జరిగింది. అలాగే వాసవీకన్యకా పరమేశ్వరిదేవికి, పార్వతీపరమేశ్వరులకు, సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు.



# మిథున్, చింతలను మళ్లీ గెలిపించుకుందాం

**-రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్**



**వాల్మీకిపురం మేజర్ న్యూస్:** అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను రాబోయే ఎన్నికల్లో మళ్లీ భారీ ఆధిక్యతతో గెలిపించుకుందామని రాష్ట్రఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపర్తిలో జరిగిన 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే 'కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో లోని ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాగా, వందశాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు మోసానికి మారుపేరు కాగా, జగన్ విశ్వాసానికి, నమ్మకానికి ప్రతిరూపమన్నారు.రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల సమిష్టి కృషితో పీలేరు నియోజకవర్గఅభివృద్ధి బాటలోపయనిస్తోందని, నాలుగున్నరేళ్ల కాలంలోనే దాదాపు రూ. 3వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో అమలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మండల వైసీపీ అధ్యక్షుడు నీళ్లభాస్కర్, మండల సచివాలయాల కన్వీనర్ రాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరెక్కడా జరగడంలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను మళ్లీ గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల వలే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, వైస్ ఎంపీపీలు డాక్టర్ వెంకటరమణ, కిరణ్ కుమార్, నాయకులు మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఓరుగంటి రమేష్, శ్రీనివాసులు, ద్వారకనాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి,సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండలం బాలిరెడ్డిగారి పల్లె పంచాయితీ అక్కమ్మగారిపల్లి వద్ద మొరుసు కాపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముత్ర దాయాదులు నిర్మించిన నూతన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, కల్పన దంపతులు హాజరయ్యారు. ఈ దైవ కార్యక్రమానికి హాజరైన జయ చంద్రారెడ్డి దంపతులకు స్థానిక ప్రజలు పూలమాలలు, దుశ్యాలవులతో సన్మానించి మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలను ఆప్యాయంగా పేరుపేరునా క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి పరోపకార ప్రవృత్తిని కలిగి మన పూర్వికుల సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి ఆచరించి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ఆయన వెంట మంత్రి గిరిధర్ రెడ్డి, తరుగు శివారెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి, బి శంకర్ రెడ్డి, ఎర్రం రెడ్డి, ముత్ర కృష్ణారెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, అప్పిరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితర ముత్ర కుటుంబీకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యత - సర్పంచ్ జీనత్ షఫీ

**పీలేరు మేజర్ న్యూస్:** నియోజకవర్గం మరియు మండల కేంద్రమైన పీలేరు పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు శుక్రవారంమదనపల్లి రోడ్డు, 15వ వార్డుకామాటంపల్లి వీధులలో వార్డు బాటలో భాగంగా మురికినీటి కాలువలను సిబ్బందితో శుభ్రపరిచి బ్లీచింగ్ చెల్లించారు. అనంతరం జీవత్ షఫీ మాట్లాడుతూ వచ్చే రెండు నెలల లోపల అవసరమైన వీధులలో మురికినీటి కాలువలను, వీధి స్తంభాలను వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని త్రాగునీటి సరఫరాకు బోర్లను మరమ్మత్తులు చేస్తామని 1952 అప్పటి పంచాయతీ వారు స్రవించిన బావులలో మురికి నీరు పేరుకుపోయాయని వాటిని శుభ్రపరిచి మోటార్లు బిగించి పట్టణానికి నీటిని సరఫరా చేయిస్తానని నీటి ఎద్దడి ఉన్న వీధులలో ఆరో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడనందున వేసవిలో త్రాగునీటి కొరత రానున్నదని దానిని అధికిమించే ప్రయత్నాలు చేస్తున్నానని రేషన్ కార్డులు ఇంటి పట్టాలు పెన్షన్లు రానివారికి జాబితాను తీసుకొని వాటి మంజూరుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. పట్టణంలోని 21 వార్డులను నిరంతరంగా పరేవేక్షించి ప్రజల సమస్యలను తెలుసుకొని తీరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమణ, సుకన్య, హబీబ్, ఎంపీటీసీ హరిత వెంకటరమణ, మాజీ సర్పంచ్ హుమయున్, వైయస్సార్ పార్టీ యువ నాయకులు షేక్ జావీద్, ఖాదర్, సూరి,టూరిజం శాఖ డైరెక్టర్ షాకీర్ అధికారులు పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్, వీఆర్వో శిల్పా, బావాజీ డిజిటల్ అసిస్టెంట్ బావాజీ, మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.





## అష్టబంధన మహా కుంభాభిషేకానికి ఆహ్వానం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానంలో అష్ట బంధన మహాకుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రధాన అర్చకులు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి ఆహ్వానాన్ని పలికారు. వివరాల్లోకెళితే అష్ట బంధన మహా సంప్రోక్షణ స్వామివారికి 12 సంవత్సరాలకు ఒకసారి బాలాలయం చేయుట స్వామివారికి ఐదు రోజులు ఉదయము సాయంకాలము విశేష హోమాది కార్యక్రమాలను నాలుగవ రోజు సాయంకాలం అష్ట బంధన చేయుట ఐదవరోజు విమాన కలశములకు పుణ్యానది జలతీర్థములతో మహా కుంభాభిషేకం చేయుట 12 సంవత్సరాలలో వచ్చు సూర్యచంద్ర గ్రహణముల వలన ఏర్పడే దోష నివారణ కొరకు ఈ అష్ట బంధన మహా సంప్రోక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి, చైర్మన్ వరప్రసాద్ కు ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందించి పిలుపు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులతో వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పూజా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరవుతారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు లక్షార్చన మహోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పెన్నానది తీరాన వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడచిన 30 సంవత్సరాలుగా ఇక్కడి అయ్యప్ప స్వామి ఆలయం నందు లక్షార్చన అలాగే గ్రామోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఇందులో భాగంగానే ఈనెల మూడవ తేదీన అనగా ఆదివారం నాడు అధ్యక్షుడు నామా రమేష్ అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో లక్ష్యార్చన పూజ, అలాగే 12వ తేదీ నాడు గ్రామోత్సవం కలదని, కావున పట్టణ, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులగుదురని అయ్యప్ప స్వామి సేవా సంఘం, అమృత లింగేశ్వర సేవా సంఘం కమిటీ మెంబర్లు, సభ్యులు కోరారు.

# అరుణాచలంలో యాత్ర సదన్ నిర్మాణం

### -జయవారాహి సేవ ఫౌండేషన్ కాశీభట్ల సాయినాథ్ శర్మ

**కమలాపురం మేజర్ న్యూస్:** ప్రముఖశివక్షేత్రం తిరువాన్నామాలైలో శ్రీ జయ వారహి సేవ ఫౌండేషన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో అరుణాచలేశ్వర యాత్ర సన్నిధిని నిర్మిస్తున్నట్లు తెలిపారు, ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికుల కోసం సకల సదుపాయాలతో హాలు భోజనశాల పాకశాల బాత్రూములు సుమారు 5 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణానికి నడుము బిగించారు, ఇందులో సకల భక్తులందరికీ గదులు రూ 150 ఉచిత భోజన సదుపాయం వసతి సదన్ హాలులో 3,000 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా నిర్మాణాలు జరుగుతాయన్నారు 80 గదులు నిర్మిస్తామన్నారు.

# భూ కబ్జా అడ్డుకున్న తహసీల్దార్



**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలంభావి కాడపల్లిగ్రామ పంచాయతీ తిప్పయ్య పల్లి రెవిన్యూ పరిధిలో గల 619సర్వే నెంబర్ లో జరుగుతున్న బుకబ్జా లను పుల్లంపేట తహశిల్దర్ నరసింహ కుమార్ శుక్రవారం తమ రెవిన్యూ సిబ్బంది తో కలసి అడ్డుకున్నారు ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు అయినా అక్రమంగా కబ్జా చేస్తే వారిమీద కేసులు నమోదు చేస్తామని కబ్జాదారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, పిచ్చయ్య, విఆర్ఒ,వెంకటసుబ్బయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న జగన్‌కు అండగా నిలుద్దాం

### -గడపగడప కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది వార్డుల్లో పర్యటిస్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో శుక్రవారం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. వాటిలో భాగంగా శుక్రవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక 4 వ వార్డ్ పరిధి లోని ఫైర్ స్టేషన్ దగ్గర నుంచి ప్రారంభమై సీయోను పురం సచివాలయ పరిధిలోని అహోబిలపురం,సియోనుపురం, తదితర ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, అర్హత కలిగి ఇంకా ఎవరికైనా పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కో ఆప్షన్ చంద్రమౌళి, జె సి ఎస్ చంద్రమౌళి, కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్, వైకాపా నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, పద్మనాభ రెడ్డి, మస్తాన్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



### రూ7కోట్ల రూపాయల ఉపాధి పనులపై..

# నేడు వీరబల్లిలో సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం..

### -పాత పనులకు కొత్త సోకులు చేశారంటూ ఆరోపణలు
### -బహిరంగ సభలో ఉపాధి సిబ్బందిపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటా రో వేచి చూడాల్సిందే..



గ్రామాలలో కూలీలను విచారిస్తున్న సామాజిక తనికి బృందం, కూలీలు చేసిన పనులను తనిఖీ చేస్తున్న సామాజితనికి బృందం

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లె మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వారు నవంబర్ 16 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు ఉపాధి హామీలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం సర్వే నిర్వహించడం జరిగింది. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులను ఈ సామాజిక తనిఖీ బృందం వారు గ్రామపంచాయతీలలోని పలు గ్రామాలలో గల ఉపాధి కూలీల సైతం వారి జాబ్ కార్డులను తీసుకొని కూలీలు అందాయా లేదా చేసిన పనులు ఉన్నాయా లేవా మీరే పనులు చేసి బిల్లులు మీరే తీసుకుంటున్నారా లేక పాత పనులు ఏమైనా చేస్తూ మీరు పనులకు వెళ్ళకుండా మీకు డబ్బులు ఏమైనా ఇస్తున్నారా అంటూ సర్వే నిమిత్తం వచ్చిన డిఆర్పీలు వి ఎస్ ఏ లు పలు రకాల ఉపాధి పనులపై విచారించడం జరిగింది. అదేవిధంగా విచారణ నిమిత్తం ఆయా గ్రామపంచాయతీలలోనే సచివాలయాల పరిధిలో ఒక గ్రామ సభను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభలో సామాజిక తనికి వారు గ్రామాలలోని కూలీల వద్ద తీసుకొచ్చిన సమాచారాన్ని సభలో చదివి వినిపించి అనంతరం చిన్నపాటి సమస్యలు ఏదైనా ఉన్న అక్కడే సరిదిద్దాల్సి ఉంది కానీ వాటన్నిటిని మండల హెడ్ క్వార్టర్ లో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభలో వచ్చే జిల్లా అధికారుల సమక్షంలో మండలంలో జరిగిన అవినీతి అక్రమాల గురించి అదే విధంగా ఏడు కోట్ల రూపాయలకు సంబంధించిన పనులను సక్రంగా చేశారా లేక సిబ్బంది ఏమైనా లాలుచి పడ్డారా లేక రాజకీయ నాయకుల పాత్ర ఏమైనా ఉందా అని వారు గ్రామ సభలో అధికారులకు సర్వే నివేదికలు ఇచ్చి చదివి వినిపించడం జరుగుతుంది. కానీ మండల వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు రాజకీయ కోణంలోనే పని చేయడంతో పలు గ్రామాలలోని కాలువ పనులు పూడికతీత పనులు మట్టి తోలకం వంటివన్నీ పాత పనుల్లోనే చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. సామాజిక తనిఖీలు కూడా పాత పనులు ఒకే కొత్త సోకులు చేశారన్న ఆరోపణలు రావడంతో సిబ్బందిపై ఎలాంటి వేటు పడుతుందో ఏమో అన్న సందిగ్ధంలో ఉపాధి సిబ్బంది కూడా సంకోచిస్తున్నారు.

ఏది ఏమైనా మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులు సుమారు 7 కోట్ల వరకు జరగడంతో కాస్తో కుస్తో తప్పులు ఉండవచ్చని అయితే చేసిన తప్పుకు జిల్లా అధికారులు ఏమైనా చర్యలు తీసుకుంటారా లేదా గతంలో జరిగిన బహిరంగ సభ లాగానే ఈసారి కూడా సిబ్బంది చేసే తప్పులును కన్నుకు రెప్ప అన్న చాటుగా అధికారులు చూసి చూడనట్లు పోతారా అన్న దానిపై నేడు జరిగే ఓపెన్ ఫారంలో వేచి చూడాల్సిందే అని రైతులు ప్రజలు అంటున్నారు.

# జగనన్నతో ఇంటి వద్దకే పెన్షన్

**రాజుపాళెంమేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో పరిపాలన వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ సదుపాయాలు జగనన్నతోనే సాధ్యమైందని మండల వైసీపీ అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా రాజుపాళెంమండలం కొర్రపాడుగ్రామ సచివాలయంవద్ద సంక్షేమ పథకాలు, అభివృద్ధి డిజిటల్ బోర్డు ఆవిష్కరణ వైసిపి పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి అందించని సహాయాన్ని జగనన్న అందించారని ,గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు పెద్ద ఎత్తున పెన్షన్లను కూడా అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు తొందరలోనే మినరల్ వాటర్ ప్లాంట్ నుకూడామంజూరు చేయిస్తామన్నారు రైతు సంక్షేమానికి కట్టుబడి వారి అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు ఎమ్మెల్యే రాచమల్లు ద్వారా ఇప్పటికే కాలువలలో పూడికతీతపనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా కృషి చేశామన్నారు కొర్రపాడు గ్రామ పంచాయతీకి సంక్షేమ పథకాలు ,అభివృద్ధి పనుల ద్వారా రూ28,82,27,929 కోట్ల రూపాయలు జగనన్న ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ సుబ్బ రత్నమ్మ సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి, ఈఓపిఆర్ డి షాకీర్అలీఖాన్, మండల వైసీపీ నాయకులు గోవర్ధన్ రెడ్డి,వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి,శివశంకర్ రెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, కమాల్ భాష, జయ రామకృష్ణయ్య పెద్ద ఎత్తున ఆ గ్రామ మహిళలు పాల్గొన్నారు



# ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన ప్రతి సంవత్సరం డిశంబరు మెదటి తేదీన జరిగే ప్రపంచ ఎయిడ్స్ దినం అవగాహన కార్యక్రమం లో భాగంగా కామనూర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కామనూరు, గోపవరం చౌటపల్లె సోముల వారి పల్లె పంచాయతీ లలో వైద్యాధికారులు డా.హనీఫ్ బాబ డా.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ ర్యాలీ లు నిర్వహించడమైనది.మన లక్ష్యం కొత్తగా ఎవరూ హెచ్.ఐ.వి. కి గురికాని ఎవరూ హెచ్.ఐ.వి తో మరణించని హెచ్.ఐ.వి ఎయిడ్స్ సోకిన వారెవరూ చిన్న చూపు వివక్ష కు గురి కాని సమజం .ఈ సంవత్సరం నినాదం సంఘాలను నడిపించనివ్వండి అంటూ సిబ్బంది నినాదం చేశారు. నయం కంటే నివారణే ముఖ్యం అని అవగాహన కలిగి ఉండటం అవగాహన కల్పించుట జరగాలని ర్యాలీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో డీ.పీ.యం.ఓ శ్రీను సీహెచ్ఓ క్రిష్ణమ్మ హెచ్ఈ శోభ రాణీ హెచ్ఈఓ శ్రీను సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ హెచ్ అండ్ వెల్ సెంటర్ల సీ హెచ్ ఓ లు హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బయ్య చంద్ర శేఖర్ శ్రీను మహిళా ఆరోగ్య కార్యకర్త లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువత రక్తదానం చేయడం అభినందనీయం

రక్తదాన శిబిరానికి విశేష స్పందన – ఎన్ఆర్‌జిఎస్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జుబేదా, డీఎస్పీ రమాకాంత్



**కడప మేజర్‌న్యూస్:** దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 13వ రక్తదాన శిబిరంలో కులమతాలకు అతీతంగా యువత రక్తదానం చేయడం అభినందనీయమని సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ అన్నారు.శుక్రవారం పాత కలెక్టరేట్ ఎదుట రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ ఒకటో తేదీన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామని పౌష్టికాహార లోపం వల్ల ఎంతోమంది రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారం ప్రజలకు అందివ్వడంలో బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా ప్రజలకు తన వంతు సహాయం చేసేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ ఉన్నానని పేర్కొన్నారు.రాష్ట్రంలో కులాల పేరుతో విభజన జరుగుతోందని దూదేకుల కులం ద్వారా అన్ని కులాలను కలిపేందుకు రక్తదాన శిబిరం దోహదపడుతుందని చెప్పారు. రక్తదాన శిబిరం ద్వారా వేల మంది రక్తదాతలు తయారు కావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మంది రక్తదాతలను తయారు చేసేలా ఈ శిబిరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యఅతిథి ఎన్ఆర్జిఎస్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జుబేదాబేగం శిబిరం ప్రారంభిస్తూ మాట్లాడారు దూదేకుల హక్కుల పోరాట సమితి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని. ప్రమాదాలలో గాయపడిన వారికి గర్భవతులకు రక్తం అవసరం అయిన సమయంలో ఉపయోగపడుతుందన్నారు. దిశా డిఎస్పి రమాకాంత్ మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని కొనసాగిస్తూ ఉండడం అభినందనీయమని చెప్పారు.సంస్థకు ఎప్పుడైనా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని. యువకులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రక్తదానం



చేయడం హర్షనీయమన్నారు.సమితి సభ్యులు శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ రాష్ట్ర మైనార్టీ నాయకులు ముక్తియార్,అమీర్ బాబు, శుభాన్ బాషా,నూర్ మహమ్మద్,రిటైర్డ్ ఎస్పి షేక్ షావలి,నబి రసూల్, హరిప్రసాద్,గోవర్ధన్‌రెడ్డి, సమితి రాష్ట్ర కోశాధికారి రూపనగుడిహుస్సేన్,కార్యదర్శి నజీర్,గౌరవ సలహాదారు పగిడాల ఓబులేసు, బాబయ్య, నాగూర్, సోషల్ మీడియా ఇన్చార్జి అబ్దుల్ రజాక్,డాక్టర్ నూరి పరి,కొలిమి శుభాన్,ఎత్తపు అమీర్ బాషా, షఫీ,గుంటూరు లాలు వజీర్,ఆదాం షఫీ, రజియా, నబిహ,చెరుకూరునాగూర్,రక్తదాతలు,వైద్య సిబ్బందిపాల్గొన్నారు.అనంతరం జుబేదా బేగం రక్తదాతలకు మొమెంటోలు ప్రదానం చేశారు.

# రాష్ట్ర సర్పంచుల సంఘం భారీ సదస్సు విజవంతం చేయండి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** డిసెంబర్ నెల 15వ తేదీన రాష్ట్ర సర్పంచుల సంఘం మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ వైబివి రాజేంద్ర ప్రసాద్ , లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన జోన్ -4 ఉమ్మడి కడప, కర్నూల్ ,అనంతపురం ,చిత్తూరు జిల్లాలకు సంబంధించి సర్పంచులు మాజీ సర్పంచులు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులతో భారీ ఎత్తున సదస్సు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులుముఖ్యఅతిథులుగాహాజరు కాబోతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు ఉమ్మడి కడప జిల్లా సర్పంచుల సంఘం ముఖ్య నాయకులు పది



నియోజకవర్గాల సర్పంచ్ సంగం ఇన్చార్జులు కలసి రాజంపేటనందుమీటింగ్‌నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చిత్తూరు జిల్లా వాసి సింగంశెట్టి సుబ్బరామయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహ అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు పాల్గొనడం జరిగినది 15వ తేదీ జరిగే సర్పంచుల సదస్సును విజయవంతం చేస్తామని ఉమ్మడిగా కరపత్రాలను విడుదల చేయడం జరిగినది.




సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీనివాసులు

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి..

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సాయిలీల ఉమా మహేష్, ఎంపీడీవో అశ్విని, ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు ఆయా శాఖల వారిగా ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో అర్హులైన ఓటర్లు ఫారం 6 ద్వారా నూతన ఓటర్లు రిజిస్ట్రేషన్, ఫారం 7ద్వారా తొలగింపు, ఫారం 8ద్వారా మార్పులు చేర్పులు, ఇతర తప్పులను సరి చూడాలన్నారు, ఈ నెల 2,3 తేదీలలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద బిఎల్వోలు హాజరై నూతన ఓటర్ల నమోదు తో పాటు ఫారం 7,8 సమస్యలకు పరిష్కారం చూపుతారని అన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు.కర్ణాటక మద్యం యధేచ్చగా అమ్మకాలు జరుపుతున్నారని సమావేశంలో ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు.ఎస్ఈబి అధికారులు కర్ణాటక మద్యం అరికట్టడంలో విఫలం అవుతున్నారని, నేరస్థులపై కేసులు నమోదు చేయకుండా మామూళ్ల మత్తులో మునిగిపోయారని వాపోయారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని సభ దృష్టికి తెచ్చారు.అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. సభలో అర్హత లేని సభ్యులు కాని వారు కూడా సమావేశానికి హాజరై పెత్తనం చెలాయిస్తున్నారని కొందరు అధికారులు మండిపడ్డారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ,సర్పంచులు,ఎంపిటీసీలు,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నిర్మూలనే లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె లక్ష్యం

– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి నందు 16 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.శుక్రవారం అయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాల ద్వారా కంటి నందు శుక్లం వున్న వారిని గుర్తించి వారికి మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు పూర్తి చేశామని తెలిపారు.అంధత్వాన్ని రూపుమాపే లక్ష్యంగానే లయన్స్ క్లబ్ సేవలు అందిస్తుంద న్నారు.ఇందుకోసం పట్టణ గ్రామీణ ప్రాంతాలలో విరివిగా కంటి వైద్య పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేసి,



అందులో దృష్టి సమస్యలు ఎదుర్కొంటున్న వారిని గుర్తించివారి లోపాలను సవరించేలా శస్త్రచికిత్సలు చేసి లయన్స్ క్లబ్ కంటి వెలుగులు ప్రసాదిస్తుందన్నారు.కాగా క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న 16 మందికి మరోసారి దృష్టి సామర్థ్యాన్ని పరీక్షించి, వైద్యుల ద్వారా సలహాలు సూచనలు అందించి, అవసరమైన మందులు అందజేసి వారినివారిఇండ్లకుపంపడం జరిగిందని వెల్లడించారు.ఇదే విధంగా రానున్న రోజుల్లోనూ తమ ప్రయాణంకొనసాగుతోందనిచెప్పారు.ఈ కార్యక్రమంలోఎంజెఎఫ్‌పీఆర్ఓలయన్ గౌతమ్ రెడ్డి, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఏకలవ్య ఫౌండేషన్ వారు సెప్టెంబర్ అక్టోబర్ మాసంలో నిర్వహించిన వ్యాసరచన, గ్రామాల సర్వే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో 9,10 వ తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరికి ఏకలవ్య ఫౌండేషన్ వారు క్రీడా సామాగ్రి, విద్యాసామాగ్రి, ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్వే అంటే నిరక్షరాస్యత ఆ గ్రామం బ్యాంకు రుణాలు నుండి ఎంత అభివృద్ధి చెందింది, మరుగుదొడ్లు, గ్రామ ఆర్థిక అభివృద్ధి చెందిందా లేదా నిరుద్యోగం నిరక్షరాసత గురించి విద్యార్థులు స్పష్టంగా రాశారని ఆయన అభినందించారు.ఇలాంటి పోటీ పరీక్షల ఎన్నో ఎదుర్కొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిత్య పూజయ్య, సుధాకర్, విజయ విజయ కుమారి, జమ్రుద్వేగం సుమియా, అరుణ కుమారి ప్రసాదు రాజేశ్వరి భారతి సుధీర్ పిడి సోమశేఖర్ నాయక్, శ్రీనివాసులు రసూల్ , శ్రీకల, తదితరులు పాల్గొన్నారు

# టిష్యూ కల్చర్‌పై అవగాహన కార్యక్రమాలు




**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఏపీ కార్లలో అరటి ప్లాంట్ ఇష్యూ కల్చర్ పద్ధతులపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు వాటిలో భాగంగా శుక్రవారం కడపకు చెందిన ఎస్ కే ఆర్ మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీలు పరిశోధన అన్వేషణలో భాగంగా పులివెందులలోని ఏపీ కార్ల ను సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కళాశాల సిబ్బంది నేతృత్వంలో 58 మంది విద్యార్థినిలు ఏపీ కార్లను సందర్శించగా ఏపీ కార్ల సీఈవో మల్లికార్జున అధ్యక్షతన బనానా ప్లాంట్ ఇష్యూ కల్చర్ విధానాలకు సంబంధించి మరియు అరటి పంటను దెబ్బతీసే వ్యాధుల గురించి వాటి సంరక్షణకు అవలంబించవలసినటువంటి విధి విధానాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ జనార్దన్ రెడ్డి బనానా రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ సునీల్, ఎస్ కే ఆర్ కళాశాల సిబ్బంది సుబ్రణ్యం నాగరత్నమ్మ అనురాధ, విద్యార్థిని పులివెందుల ఏపీ కార్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ

బీటెక్ రవితో అడిగేద్దాం

**తొండూరు మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ బి.టెక్ రవితో అడుగేద్దాం మారెడ్డి జయభరత్ రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి తో కలిసి నిర్వహించారు. వాటిలో భాగంగా శుక్రవారం పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు టౌన్ ,కొరవానిపల్లె గ్రామంలోబాబుషూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్‌రెడ్డి, కంచిరెడ్డి పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి,తొండూరుటీడీపీనాయకులుఎలమకూరు జగన్ ,కంచిరెడ్డి, తొండూరు మండల టీడీపీ నాయకులు ,టీడీపి కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.



## ఆధునిక వ్యవసాయంపై గ్రామస్తులకు అవగాహన



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని బుడ్డాయపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి చెందిన వ్యవసాయ బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థులు బుడ్డాయపల్లి గ్రామంలో పర్యటించి ఆ గ్రామ పరిస్థితుల నేపథ్యాన్ని అవగాహన చేసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులపైగ్రామస్తులకుఅవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహనలో గ్రామస్థులకుఆధునికవ్యవసాయపద్ధతులు పాటించడం వల్ల కలిగే ప్రయోజ నాలుగురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు, రైతులు,వ్యవసాయ శాఖ విఎఏ చరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ..



ర్యాలీ నిర్వహిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య ఆధ్వ ర్యంలో విద్యార్థులు, వైద్య సిబ్బంది క్రాస్ రోడ్లో మానవహారం,కోసువారిపల్లి ఆరోగ్య కేంద్రం నుండి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ అనుపమ, సిహెచ్‌ఓ సుమతి వీధుల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ స్టీఫెన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎల్ టి బాలాజీ,పీహెచ్ఎన్ సుమలత, ప్రిన్సిపల్ శేఖర్ రెడ్డి,సూపర్వైజర్లు అమరావతి, జగదీష్, కృష్ణా నాయక్, కృషి సంస్థ సభ్యులు కళావతి సావిత్రి, సునీత, ప్యారి, వసంత, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ తనిఖీ చేసిన తహశీల్దార్



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రతి నెల మొదలుకొని 17 వ తేదీ వరకు పేదలకు రేషన్ బియాన్ని పంప్పిని చేయటం పరిపాటి, వాటిని పేదలకు నేరుగాఅందచేయాలనేముఖ్యఉద్దేశంతోప్రభుత్వం చేపట్టిన మొబైల్ వాహనాల ద్వారా ప్రతిపేదవాడికి ఇంటి వద్దకే అందుతున్నాయా లేదా అని తాహశీల్దార్ ఏ నాగేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలోని చిలమకూరు గ్రామంలో మొబైల్ వాహన నిర్వాహకులకు ప్రతి ఇంటి వద్ద నిలిపి అందజే యాలని ఆయన సూచించారు. ప్రతి వాలంటీరు తప్పనిసరిగా కేటాయించిన 50 కుటుంబాలలోని వారికి అందుబాటులో ఉండి రేషన్ అందే వరకు ఉండాలని, రేషన్ ఇంటింటికి పంపిణీ చేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## దేశంలో తిరుగులేని శక్తిగా తయారవుతున్న కాంగ్రెస్

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దేశంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా తయారవుతోందని,పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే తమ ఏకైక లక్ష్యమని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,పీలేరు నియోజకవర్గం కన్వీనర్ యస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మదనపల్లి రూరల్ మండల పరిధిలోని ఉమ్మడి సిటిఎం గ్రామపంచాయతీలు సీటీఎం-1,సిటిఎం-2,దుబ్బిగానిపల్లి,కొత్తవారిపల్లి గ్రామ పంచాయతీల ముఖ్య నాయకులతో కలిసి విలేక రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఇటీవల అన్న మయ్య జిల్లా కేంద్రమైన రాయ చోటి లో జరిగిన సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ ఎన్. తులసి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాలుగుపంచాయతీల నుండి సుమారు 55 మంది కాంగ్రెస్‌పార్టీలోచేరారన్నారు.ఘర్‌వాపసి కార్యక్ర మంలో భాగంగా గతంలో పార్టీకీ సేవ లందించిన వారు తిరిగి పార్టీలో చేరుతుం డడం శుభ పరిణామ మన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా బలంగా పుంజు కుంటోంద న్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తాయని,ఇందుకుఎగ్జిట్ పోల్సే నిదర్శనమన్నారు. వచ్చే ఏడాది జరిగే దేశసార్వత్రిక కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని,తద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరి స్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కె.నారాయణరెడ్డి, ఉమ్మడి సీటీఎం పంచాయతీ ప్రెసిడెంట్అక్కులప్ప, సీనియర్ కాగ్రెస్ నాయకులు పి.సోమశేఖర్, యువనాయకులు బి.శరత్ కుమార్ రెడ్డి,దళిత నాయకులు టి.వెంకటరమణ ,వై.రవి, ఎం.సురేష్,టి.పెద్దన్న,జి.రామాంజులు, పి.ఉమా శంకర్ రెడ్డి, వై.గణేష్ సీనియర్ నాయకులు వై.సురేంద్రరెడ్డి, డాక్టర్ ఎస్.కె.బాషా,మహబూబ్ పీర్,పాలేటి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలలో మిట్స్ ఎన్.సి.సి విద్యార్థిని ప్రతిభ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో నందు ఎన్.సి.సి విభాగానికి చెందిన ఎం.లోహిత రెడ్డి,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) బి.టెక్ రెండవసంవత్సరముచదువుతున్నక్యాడెట్‌సికింద్రాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ గ్రూప్ పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.తిరుపతి ఎన్.సి.సి గ్రూప్ నుండి ఎంపికయిన ఈ క్యాడెట్ ఇందులో ఫ్లాగ్ ఏరియాలో మూడవ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు.ఈ క్యాడెట్ ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

## ఎయిడ్స్ నివారణ,పరీక్షలు, చికిత్స గురించి మాట్లాడుదాం

### వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేష్ రావు – ప్రిన్సిపల్ వరలక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వన్ రాజు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల ప్రాంతీయ ఎయిడ్స్ నివారణ విభాగం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా శు క్రవారంప్రాంతీయ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ని వైద్య కళాశాల సూపరిం టెండెంట్ డాక్టర్ విఘ్నేష్ రావు, ప్రిన్సిపల్ వరలక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వన్ రాజు, నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల డాక్టర్ లిఖిత,నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష లు ప్రారంభిం చారు. ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ లో హెచ్ఐవికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం అని,హెచ్ ఐవినివారణ మనందరి బాధ్యత అని,నిశ్శబ్దాన్నిచేదిద్దాంఎయిడ్స్ గురించి చర్చిద్దాం, సుఖ వ్యాధులు ఎయిడ్స్ కి రహదారులు అనే నినా దాలతో పూల అంగల్ల కూడలి వరకు చేరుకుని అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు నిశ్శబ్దాన్ని చేదించి హెచ్.ఐ.వి ఎయిడ్స్ నివారణ, ఎయిడ్స్ పరీక్షలు,ఎయిడ్స్ చికిత్స ల గురించి మాట్లాడండి, సరైన సమాచారం మాత్రమే ఎయిడ్స్ నివారణకు మార్గం అని,హెచ్ ఐ వి/ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని, కలిసి తినడం వల్లనో, కలిసి జీవించడం వల్లనో, ఒకే ఇంట్లో ఉంటే వల్లనో వచ్చే వ్యాధి కాదు ఈ ఎయిడ్స్ అని, కేవలం శరీరక సంబంధం వలన,కలుషిత రక్తం ఎక్కించడం వలన, సుఖ వ్యాధుల తీవ్రత వలన మాత్రమే సంక్రమించే ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది అని, కావున మనం దూరం చేయాల్సింది హెచ్ ఐ వి/ఎయిడ్స్ ని మాత్రమే గాని ఎయిడ్స్ రోగిని కాదు అని, హెచ్ ఐవి అని నిర్ధారణ అయ్యాక ఎప్పటికప్పుడు మం దులు వాడుతూ, పౌష్టిక ఆహారం తీసుకొంటూ మానసికంగా ధ్రుడమైన జీవన శైలి తో జీవిత కాలాన్ని పెంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ఓ బాలనారా యణ, ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్ సి సిబ్బంది,ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య,ఎస్ టి ఐ కౌన్సిలర్ బాదల్ వలీ, సబ్ యూనిట్ అధికారులు సతీష్, సిద్దయ్య, డీపీఎంఓ సుబ్బారెడ్డి, టీబీ హెల్త్ విజిటర్ భాగ్యలక్ష్మి,ఏ.ఎన్. ఎం లు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు దుప్పట్లు పంపిణీ

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక బస్టాండ్, రైల్వే స్టేషన్, ముద్దనూరు రోడ్ లల్లో చలికి వణుకుతూ ఇబ్బంది పడే అనాథలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం అర్థరాత్రి ఆ సంస్థ ప్రతినిధులు దుప్పటి లేక చలికి అభాగ్యులు పడుతున్న దీనస్థితి నుండి కొంత స్వాంతన కలిగించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దాతల సాయంతో చలిబారి నుండి అనాథలను కాపాడేందుకు ప్రతి సంవత్సరం దుప్పట్లు పంపిణీ చేస్తున్నమన్నారు. దుప్పటి లేకటవల్‌తో,పట్టలుఒంటిమీదబట్టలతోఇబ్బందిపడే అనాథలను ఆదుకోవా లనేఉద్దేశంతో చేసినట్లు తెలిపారు. ఆశ్రయం, ఆహారం, ఆత్మీయత కలిగిన తమ వివేకానంద సేవాశ్రమం ద్వారా అనాథలకు అన్ని సేవలు ఉచితంగా అందించేందుకుసిద్ధంగాఉందనితెలియచేశారు.చివరిదశలోప్రశా ంతమైనజీవి తాన్నిగడపాలంటే తమ సేవాశ్రమంలో చేరవచ్చని రోడ్లపైన ఉండే అనాథలకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాస రెడ్డి, టి. వెంకట సురేష్, కేతన శ్రీనాథ్, విజయ్ , నరసింహా లు పాల్గొన్నారు



## పాలెం దొరస్వామి నాయుడు వర్ధంతి వేడుకలు

### – విద్యార్థులకు స్కాలర్షిప్ అందించిన కుటుంబ సభ్యులు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం మెయిన్ పాఠశా లలో ఘనంగా పాలెం దొరస్వామి నాయుడు వర్ధంతి వేడుకలను శుక్రవారంకుటుంబ సభ్యులు పాలెం బలరాం నాయుడు శివ శంకర్ నాయుడు అలాగే, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం పాలెం దొర స్వామి నాయుడు తన సొంత స్థలాన్ని పాఠశాలకు ఏర్పాటు కొరకు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, అక్కడ పాఠశాలను ఏర్పాటు చేసిన తర్వాత గీతిక అక్కడ ఆయన విగ్రహాన్ని జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు 9 8 వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ ఉన్న దొరసామ నాయుడు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, పాఠశాలలో బాగా చదివి త్రిబుల్ ఐటీ కి ఎంపికైన అయిన విద్యార్థులకు ఆయన స్కాలర్షిప్ ద్వారా ఆరు మంది విద్యార్థులకు 12 వేల రూపాయలను అందించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదివి మీ పాఠశాలకు , మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోబలిజ సంఘ నాయ కులుకమటం రాము, బలిజ సంఘం ఉపాధ్యక్షులు తోటం శెట్టి హరే కృష్ణ రాయల్, ఆంజనేయులు, శంకర్, దొరస్వామి నాయుడు కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**– ప్రభుత్వ వైద్యాధికారులు సురేష్ బాబు, వికసిత**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, వ్యాధిని ద్వేషించండి వ్యాధి వచ్చిన వారిని కాదని దువ్వూరు మండల ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేషబాబు మరియు డాక్టర్ వికసితఆధ్వర్యంలోప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం శుక్రవారం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సురేష్ బాబు, వికసితలు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధం, కలుషితమైన రక్త మార్పిడి, కలుషితమైన సిరింజర్లు వలన వస్తుందని, ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడమైనది. తరువాత వైద్య సిబ్బంది అందరూహెచ్ఐవిగురించిచర్చిద్దాంసమాజాన్ని కాపాడు దాం, ఎయిడ్స్ ని దూరం పెడదాం, హెచ్ఐవి సోకిన వారిని కాదు అని నినాదం చేస్తూ ఎయిడ్స్ నివారణ దినోత్సవం ర్యాలీని దువ్వూరు పురవీధులలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సూపర్వైజర్ సువర్ణ , ఏఎన్ఎం లు,ఆశకార్యకర్తలు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.




**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై సమాజానికి అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీ**

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల**

**మైదుకూరు మేజర్ న్యూస్** : మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం అంటూ ఎయిడ్స్ పై విద్యార్థులకు మరియు సమాజానికి అవగాహన కల్పిస్తూ మైదుకూరులోని విజయ హాల్ నుండి మార్కెట్ మీదుగా కడప రోడ్డు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి శ్రీకృష్ణదేవరాయలు నాలుగు రోడ్ల కూడలి విద్యార్థులు రౌండింగ్ చేసి ఎయిడ్స్ను నివారించే విధంగా నినాదాలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ మనమందరం ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని నివారిద్దాం నివారిద్దాం ఎయిడ్స్ ను నివారిద్దాం అంటూ వ్యాధిని ద్వేషించాలంటూ వ్యాధి వచ్చిన వారిని కాదని ఇతర వ్యాధులు లాగా ఎయిడ్స్ కూడా ఒక వ్యాధి మాత్రమే అంటరానితనం కాదు అని మనలాగే వారిని కూడా సంతోషంగా బ్రతకనిద్దామని ఎయిడ్స్ డే దినోత్సవ సందర్భంగా ఎయిడ్స్ ను తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం అందరిలోనూ అవగాహన పెంచు దామని ఎయిడ్స్ లేని సమాజాన్ని చూద్దామని ఎయిడ్స్ ని చూసి భయపడకు నీ ధైర్యమే దానికి అసలైన మందు అని ఈ పోరాటంలో నేను నీకు అండగా ఉంటాను మిత్రమా అంటూ తెలపడం జరిగింది. అంతేగాకవైద్యరంగంలో ఎన్ని వ్యాధులువచ్చినా వాటికి మందులుకనిపెట్టగలిగే టెక్నాలజీ మనకుఉంది. కానీ ఎప్పుడో 17శతాబ్దంలో వచ్చిన ఎయిడ్స్కుఇంకా మెడిసిన్ కనిపెట్టలేదంటే..అర్థం చేసుకోండి. ఈ వ్యాధిఎంత భయంకరమైనదో. హెచ్ఐ విహ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీవైరస్ వల్ల ఎయిడ్స్ వస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తినిపూర్తిగా దెబ్బతీసే ఈ వ్యాధిమొదటిగా చింపాంజీల నుంచిమనుషులకు సంక్రమించింది. 1988 నుంచి ప్రతి ఏటాడిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్‌డేగా జరపాలని డబ్ల్యూహెచ్వో అన్నిదేశాలకు పిలుపునిచ్చింది. ఆరోజున ప్రజలందరికీ ఎయిడ్స్ పైఅవగాహన కల్పించి ఈ వ్యాధితోపోరాడుతున్న రోగులకు భరోసాకల్పించాలనే ఉద్దేశంతో వివిధకార్యక్ర మాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, వేణుగోపాల్ నాయక్, గంగులయ్య , నవీన్, విజయ్, శేఖర్ ,ప్రసాద్ రెడ్డి ,సురేంద్ర పాల్గొనడం జరిగింది.




**కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన సిఐ రాజు**

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** డిసెంబర్-01 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా హెచ్ఐవి తో మరణి ంచిన వారి పట్ల అలాగే హెచ్ఐవితో పోరాడి జీవిస్తున్న వారి పట్ల సంఘీభావంగా స్థానిక కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల లో ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీలో హెచ్ఐవి వద్దురా కండోమ్ ముద్దు రా అనే నినాదాలతో కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నుండి ర్యాలీ బయలుదేరి పోలీస్ స్టేషన్ మీదుగా పూలంగల సర్కిల్ వరకు చేరుకొని పూలంగల దగ్గర ప్రతిజ్ఞ నిర్వహించారు ప్రాజెక్ట్ డైరెక్టర్ యేసు రత్నం మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల అందరూ జాగ్రత్త వహిం చాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమానికి సి ఐ రాజు సిడిఎస్ సిబ్బంది ఎన్‌సిసి విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు లయోలా కాలేజ్ సిబ్బంది నివేదిత స్కూల్ విద్యార్థులు అలాగే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం సందర్భంగా డాక్టర్ సాయి చరిత రెడ్డి ఆధ్వర్యంలో చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శు క్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ జబ్బుకు దారి తీసే హెచ్ఐవి క్రిమి ప్రధానంగా ఆ క్రిమి సోకిన వారితో లైంగిక చర్యలో పాల్గొనడం వల్ల వ్యాప్తి చెందుతుందని, హెచ్ఐవి బారిన పడిన తల్లి నుంచి గర్భంలోని శిశువుకు వచ్చే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవి నివారణకు నీది నాది మన అందరి బాధ్యత అన్నారు. ఎయిడ్స్ గురించి తెలుసుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం అనే స్లోగంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలందరికీ అవగాహన సమావేశం నిర్వహించారు. చిలమకూరు గ్రామ ప్రధాన కూడలు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకే టర్ నాగమణి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభద్ర ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవమును పురస్కరించుకొని కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేష్మ ఆధ్వర్యాన ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఎయిడ్స్ గురించి చర్చించి, అవగాహన కలిగి చైతన్యవంతులైనప్పుడే వ్యాధి నియంత్రణ సాధ్య మన్నారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని, కలుషితమైన సిరంజులు సూదులను వినియోగించరాదని సూచించారు. గర్భవతులందరు తప్పనిసరిగా హెచ్.ఐ.వి. నిర్ధారణ పరీక్ష చేసుకోవాలని, ఒకవేళ వ్యాధి ఉన్నట్లు నిర్ధారిం చబడితే బిడ్డకు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణిభాగ్యలక్ష్మీ,పబ్లిక్‌హెల్త్‌నర్సు రమాదేవి, పర్యవేక్షకు రాలు రుక్మిణి, సిబ్బంది గీతా రాణి, రమణి, స్వర్ణలత, భానుప్రియ ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.



**బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్ర మత్తంగా ఉండాలని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని కళాశాలలో విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని మానవుల శారీరక సంబంధాల ద్వారానే ఇది వ్యాప్తి చెందుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్నచూపు చూడరాదని,వారిని ప్రేమతో ఆదరించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటే తమ జీవిత కాలాన్ని పెంచుకో వచ్చునన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు శివ పార్వతి దేవి,శ్రీదేవి,సేగు రెడ్డెప్ప రెడ్డిలు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థినీ,విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కేవలం సెక్స్ ద్వారానే ఈ వ్యాధి సంక్ర మిస్తుందని,క్షణికావేశంలో చేసే చిన్న తప్పుకు జీవితాం తం శిక్షణ అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థునీలు ఎయిడ్స్ వ్యాధిపై పట్టణ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిశ్శబ్దాన్నిచేదిద్దాం-ఎయిడ్స్‌వ్యాధిని నిర్మూలిద్దాం, ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు - నివారణ ఒక్కటే మార్గమంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.




**– బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద రెడ్డి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఎయిడ్స్ డేని పురస్కరిం చుకుని పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం,ఆరోగ్యమే మహాభాగ్యం, ఎయిడ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పిం చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనందరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రపంచ పురోగతికి పెనుసవాలుగా మారిందని,ప్రపంచంలో మానవుడి ఉనికికి,ప్రగతికి పెద్ద ప్రమాదకరంగా మారిందన్నారు. అందువల్ల ఎయిడ్స్ మహమ్మారిని ప్రపంచం నుండి పారద్రోలాలని,అందులో విద్యార్థులు కీలక పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు, కళాశాల వెబ్ సైట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని కాలేజీ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని ఎయిడ్స్ వచ్చిన వారిపట్ల చిన్నచూపు చూడకుండా దయతో వారిని ఆదరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రభుత్వము అవగాహన కార్యక్రమాలునిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి బస్టాండ్ కూడలి వరకు స్థానిక ప్రభుత్వకళాశాలవిద్యార్థులు,ఉపాధ్యాయులు, వైద్యాధికారి డా .జాహ్నవి తన సిబ్బందితో ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం సందర్భంగా అవగాహన ర్యాలీగా వచ్చి మానవ హారంగా నిలబడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రక్త మార్పిడి, అక్రమ సంబంధాలు, వలన సంక్రమించే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. హెచ్ఐవి హ్యూమన్ ఇమునో వైరస్ ద్వారా మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి నశింప చేసి మనిషినీ అనేక వ్యాధులకు గురి చేస్తుంది. ఆస్తమా, టిబి, లాగా ఇది కూడా దీర్ఘ కాలిక వ్యాధి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు .ప్రజలు తగు జాగ్రత్త లతో ఉండాలని వైద్యాధికారి సూచించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ షకీలా బేగం , సిబ్బంది ఖాద ర్బాషా, ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశాలు,ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులు ఈరోజు అనగా డిసెంబర్ ఒకటి తేదీన ఎయిడ్స్ ర్యాలీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దీనికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ శివరామయ్య కళాశాల ప్రిన్సిపల్ ఆల్తాఫ్ భాను,అధ్యాపకులు జయ చంద్ర రెడ్డి, లక్ష్మీనారాయణ, నోములమ్మ, కళావతి, రాజ వర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి

-ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల నాలుగవ సచివాలయ పరిధిలో రాష్ట్రానికి జగనేఎందుకుకావాలికార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి జండా ఆవిష్కరణ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి పంచాయతీ గ్రామం నందు సచివా లయాలను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలను అందిస్తూ ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్మో హన్ రెడ్డి చేయడం జరుగుతుం దన్నారు. ఈ సచివాల యమునకు 20 కోట్ల 24 లక్షల రూపాయ లను పలు అభివృద్ధి సంక్షేమాల కింద నిధులు కేటాయించడం జరిగింద న్నారు. అనంతరం కళ్యాణ చక్రవర్తి చేతుల మీదుగా వైఎస్ఆర్సిపి కన్వీనర్లకు సచివాలయ సిబ్బ ందికి కార్యకర్తలకు వార్డు మెంబర్లకు ప్రచార సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాదు వైస్ ఎంపీపీలు సీబాషా చెన్ను రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి ఎంపీటీసీ కుమారి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌భాషా వసంత కార్యకర్తలు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల నందు గురువారం ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి కారణంగా ఎయిడ్స్ వస్తుందని, హెచ్ఐవి క్రిమి ప్రధానంగా అసురక్షిత లైంగిక సంపర్కం వలన ఏర్పడుతుందని వివరించారు. కావున ఈ విషయములో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్, విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో**

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలఎన్సిసి,ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డేసందర్భంగాఅవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కం స్పాండెంట్ అరకటవేముల హరినారాయణ ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్ డే సందర్భంగా స్లోగన్లు చెప్పుకుంటూ స్థానిక గీత ఆశ్రమం నుంచి గాంధీ రోడ్డు నందు ర్యాలీగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముస్తఫా రామ్మోహన్ శారద ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాంఆఫీసర్స్‌గౌరీశంకర్ మౌనయ్యా ఎన్సిసిఇన్స్ట్రక్టర్‌దావీద్ ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అవగాహన ర్యాలీని జయప్రదం చేశారు.




# కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభోత్సవం



**కాశినాయన మేజర్‌న్యూస్ :** శ్రీ అవధూత కాశినాయన మండలం గంగనపల్లి నూతన సచివాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాజీ కల్లూరి రమణారెడ్డి. గ్రామ ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు గంగనపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి. దశరథ. జి రమణారెడ్డి. పి రమణారెడ్డి. సచివాలయ కన్వీనర్లు కొల్లాయి రెడ్డి. రమణారెడ్డి. బసిరెడ్డి రామిరెడ్డి, అవధూత కాశినాయన మండలం జీసస్ కన్వీనర్ గుండం హనుమంత్ రెడ్డి వైస్సార్ సీపీ నాయకులు గంగనపల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** బి కొత్తకోట నగర పంచాయతీలోని జ్యోతి బస్టాండులో తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బస్టాండులో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీడీపీ నాయకులు బాణాసంచా కాల్చి, భారీ కేకును కట్ చేసి పం చిపెట్టి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పలువురుటీడీపీనాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపే తానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాల న్నారు. గతంలో తంబళ్లపల్లి నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి వైపు తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ను మరోసారి ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే మండలంలోని గట్టు గ్రామంలో టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల కన్వీనర్ నారా యణస్వామి రెడ్డి, బి. కొత్తకోట టౌన్ కన్వీనర్ బంగారు వెంకట రమణ, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకు మార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు అంజి, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు చాకనా రాజా, మాజీ మండల కన్వీనర్ దేరంగుల నారాయణ, మాజీ ఉపసర్పంచ్ షమీ ఉల్లా, టీడీపీ నాయకులు కుడుం రంజిత్ కుమార్, శరత్ కుమార్, దేవుడు నాగరాజు, శిల్ప అంజి, బీరింగి ఆనంద్, గోపి, పద్మనాభం, వెంకట్ నారాయణ, శివ, శ్రీనాథ్ బండి రమణ, నరసిం హులు, ఐటిడిపి రాధాకృష్ణ, ఆలేటి పల్లి శ్రీ నాథ్, పెయింటర్ నరసింహులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యేకు ఘన సత్కారం...

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీఎమ్మెల్యేశంకరయాదవ్‌నుపుణ్యక్షేత్రమైనతిరుమలలో టీడీపీ నాయకులు, ఘనంగాసన్మానించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నమయ్య జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మొటుకు శివ, పెద్దతిప్ప సముద్రం టీడీపీ మండల కన్వీనర్ ఆనందరెడ్డి, టీడీపీ నాయకులుసుదర్శన్‌రెడ్డి,కలసి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కు దుశ్యాలవా కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ ను పలువురుటీడీపీ నాయకులు, కార్యకర్తలు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై వినతి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్టీపీపీ కి డైరెక్టర్ పదవి చేపట్టిన బాబ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి 445 బి.ఎం.ఎస్ అనుబంధ సంస్థ నాయకులు చౌటిపల్లి రామగోపాల్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన శుక్రవారం కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ నుండి అరియర్స్ త్వరగా ఇవ్వాలని, 10 సంవత్సరాలుగా ఎక్స్గ్రేషియా గా ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ కొత్త జీతాలతో పోల్చి కట్ చేశారని, వాటిని పూర్తిగా 10 సంవత్సరాలు ఎక్స్గ్రేషియా కొనసాగించాలని, 15 సంవత్సరాల పని చేస్తున్న కార్మికులకు వారు అన్ స్కిల్ గానే ఉన్నారని, వారి అర్హత, పని సామర్థ్యాన్ని గమనించి పదోన్నతి కల్పించాలని, ఇక్కడ నుండి ప్రొద్దుటూరు కు వెళ్ళు దారి( మేకల బాలయ్య పల్లె మీదుగా) పూర్తిగా గుంతల మయంగా మారిందని, దానివల్ల ఉద్యోగులు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్ పోస్టు గతంలో వీటీపీఎస్ కు బదిలీ చేయడం జరిగిందని,ప్రస్తుతం ఆర్టిపిపి నందు బిఎస్సి అభ్యర్థులు జేపీఏ గానే ఉన్నారని, ఆ పోస్టలను వీటీపిఎస్ నుండి జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్ పోస్టును ఆర్టిపిపికి బదిలీచేసి అభ్యర్థులకు చేయటం ద్వారా మరికొంత మందికి ఉపాధి ని , 15 సంవత్సరాలుగా కోల్డ్ ప్లాంట్ సెంటర్ పనిచేస్తున్న వారికి ఫస్ట్ గ్రేడ్ ఫోర్ మెన్ అప్ గ్రేడ్ చేసి వారికి న్యాయం చేయాలని, డైరెక్టర్ దృష్టికి వినతిపత్రం ద్వారా అందజేశారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో రీజనల్ కార్యదర్శి గురు ప్రసాద్, ప్రెసిడెంట్ రంగనాథ్, యూనియన్ నాయకులు మూలే పుల్లారెడ్డి, వీరారెడ్డి, బాబయ్య, శివరాముడు, దస్తగిరి, వెంకటశివుడు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బాలాజీ నగర్-1లో డ్రైనేజీ సమస్య, సిమెంటు రోడ్డు సమస్య ఉందని ఆ వార్డు కౌన్సిలర్ కంకర సుబ్బారెడ్డి ఎమ్మెల్యే గురువారం రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందిచిన ఆ వార్డులో పర్యటించి తక్షణమే సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువను వేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 1వ తారీకు సందర్భంగా అవ్వా తాతలకు ఇచ్చే పెంక్షన్ ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కంకర సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్ శివకుమార్ యాదవ్, టౌన్ బ్యాంక్ చైర్మన్ కుమార్ రెడ్డి, వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, వాలంటీర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గోళ్లపల్లిలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథం ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బి. కొత్తకోట మండలం బండారువారిపల్లి, గొల్లపల్లి గ్రామపంచాయతీలలో సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ అభివృద్ధి అధికారి లక్ష్మీపతి, ఎంపీడీవో శంకరయ్య మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార రథానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలోఎంపీపీలక్ష్మీనరసమ్మ, జడ్పిటిసి రామ చంద్రయాదవ్,ఎంఈఓరెడ్డి శేఖర్, బండారువారిపల్లి సర్పంచ్ సాంబశివ, గొల్లపల్లిసర్పంచ్‌పుష్పలత,ఎంపీటీసీవిమలమ్మ,ఆనందరెడ్డి, మండలంలోని అన్నిశాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే పరిశుద్ద.పేతురు,పరిశుద్ధ.పౌలు దేవాలయ తిరుణాల





**కలసపాడు మేజర్ న్యూస్:** కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు మండల కేంద్రం నడిబొడ్డున 136 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన దైవ దర్శన పుణ్యక్షేత్రంగా వెలసిన లిపరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయం. మనస్సును హత్తుకొని ప్రశాంతమైన వాతావరణం, ప్రక్కన ప్రవహించే ఎగువ సగిలేరునది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ'అక్విడేట్' సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత.ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ స్థలాన్నే దేవాలయం అంటారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికి తలమాణికమని పేరుగాంచిన ఈ దేవాలయం లో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంది.ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్థనలు, దైవవర్తమానం లను అందించేందుకు,ఆంధ్రప్రదేశ్, లోని నంద్యాల డయాసిస్ బిషప్ కమిషరీ రైట్ రెవరెండ్ డాక్టర్ పి ఐజాక్ వరప్రసాద్ బిషప్ గారి ఆశీస్సులతో ఈ ఏడాది 136 వ వార్షకోత్సవము ప్రతిస్టాత్మకంగా నిర్వహించడం కోసం, దేవాలయం పాస్టరేట్ కమిటీ,సంఘ పెద్దలు,కన్వీనర్లు,ఆర్ధర్ ఇన్ మన్ యూత్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో గత నెలరోజులగా చర్చి ప్రాంగణం నందు అన్ని ఏర్పాట్లను చేపట్టడం చూపరులకు ఆకర్షనీయంగా ఆహ్లాదకరంగా ఉండటం విశేషం. కలసపాడు టౌన్ లో విరాజిల్లు తున్న ఈ విశిష్టాలయం అన్ని వర్గాల వారికీ ఆత్మీయ సంతృప్తి ని అనుగ్రహించాలని, భక్తులకు మోక్ష సంప్రాప్తిని కలిగించాలని, రాబోయే కాలంలో ఎందరికో మరేందరికో సత్యమార్గాన్ని చూపించే స్వర్ణాలయంగా, పేరు పొందాలని యేసుక్రీస్తు దీవెనలు కీర్తి ప్రతిష్టలు మారేంతగానో దశదిశలా వ్యాపించాలి. పవిత్రపుణ్యక్షేత్రంగా వెలసిల్లాలని దేవుని పరిశుద్ధ నామములో మిమ్ములను ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తుంది. ఈ దేవాలయం సందర్శకులకు గమనిక: బస్సు సౌక ర్యం: కడప నుండి 99 కిలోమీటర్లు పోరుమామిళ్ల నుండి గిద్దలూరు, మైదుకూరు నుండి గిద్దలూరు, బద్వేలు నుండి గిద్దలూరు. గిద్దలూరు నుండి పోరుమామిళ్ల వైపు వెళ్లే బస్సులను ఎక్కితే కలసపాడు కు చేరుకోవచ్చు. రైలు మార్గం: గుం టూరు నుండి గిద్దలూరు స్టేషన్ లో దిగి పోరు మామిళ్ల వైపు వెళ్ళ



వాహనములలో కలసపాడు కు చేరుకోగలరు. ప్రతి ఒక్కరిని ప్రేమతో ఆహ్వానిస్తు న్నాము.అందరూ పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని కోరుకుంటూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని చర్చి పాస్టర్ రెవ పి ఏ వర ప్రసాద్ రావు,రెవరెండ్ సంజయ్ మధు, రెవరెండ్ గాబ్రియేల్ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమ వివరములు 2వ తేది శనివారం సాయంత్రం ఐదు గంటలకు అతిధుల ఆహ్వానం చెక్కభజన సుదర్శన్ బృందం తో ఊరేగింపు సాయంత్రం 6:00 గంటల క్రైస్తవ సంగీత విభావరి రాత్రి 7 గంటలకు సండే స్కూల్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమం రాత్రి 8:30 గంటలకు దీపారాధన రాత్రి 9:30 గంటలకు కానుకల సమర్పణ అతిధుల సన్మాన కార్యక్రమం రాత్రి 10:30 గంటలకు గుడిమే సుదర్శన్ చెక్కభజన రాత్రి 11:30 గంటలకు కీ.శే గుమ్మడి జయరాజు గారి కుమారుడు శ్రీ గుమ్మడి జీవన్ కుమార్ విజయవాడ వారిచే దావీదు విజయ గొప్ప క్రైస్తవ నాటకం కలదు.భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మైదుకూరు డి.ఎస్.పి మురళి గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, కలసపాడు ఎస్.ఐ. నాగ మురళి ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అందరు పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని కోరుకుంటూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని చర్చి పాస్టర్ రెవరెండ్.డా.పి.ఏ. వరప్రసాద్ కమిటీ సభ్యులు తెలిపారు.

# సాహిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### - ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం - వ్యాధిని ద్వేషించండి- వ్యాధి వచ్చిన వారిని కాదు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మండలంలో సాహిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ సంజీవరెడ్డి ద్వారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు సురేష్ ,నవీన్ కుమార్,భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం అంటూ ఎయిడ్స్ పై విద్యార్థులకు సమాజానికి అవగాహన కల్పిస్తూ ఎయిడ్స్ను నివారించే విధంగా నినాదాలతో అవగాహన కల్పించడం జరిగింది.మనమందరం ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని నివారిద్దాం నివారిద్దాం ఎయిడ్స్ ను నివారిద్దాం అంటూ వ్యాధిని ద్వేషించాలంటూ వ్యాధి వచ్చిన వారిని కాదని ఇతర వ్యాధులు లాగా ఎయిడ్స్ కూడా ఒక వ్యాధి మాత్రమే అంటరానితనం కాదు అని మనలాగే వారిని కూడా సంతోషంగా బ్రతకనిద్దామని ఎయిడ్స్ డే దినోత్సవ సందర్భంగాఎయిడ్స్ ను తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం అందరిలోనూ అవగాహన పెంచుదా మని ఎయిడ్స్ లేని సమాజాన్ని చూద్దామని ఎయిడ్స్ ని చూసి భయపడకు నీ ధైర్యమే దానికి అసలైన మందు అని ఈ పోరాటంలో నేను నీకు అండగా ఉంటాను మిత్రమా అంటూ తెలపడం జరిగింది. అంతేగాక వైద్యరంగంలో ఎన్ని వ్యాధులు వచ్చినా వాటికి మందులుకనిపెట్టగలిగే టెక్నాలజీ మనకు ఉంది. కానీ ఎప్పుడో 17శతాబ్దంలో వచ్చిన ఎయి డ్స్కుఇంకా మెడిసిన్ కనిపెట్టలేదంటే..అర్థం చేసు కోండి. ఈ వ్యాధిఎంత భయంకరమైనదో. హెచ్ఐ విహ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీవైరస్ వల్ల ఎయిడ్స్ వస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పూర్తిగా దెబ్బతీసే ఈ వ్యాధిమొదటిగా చింపాంజీల నుంచిమనుషులకు సంక్రమిం చింది.1988 నుంచి ప్రతి ఏటాడిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్,డేగా జరపాలని డబ్ల్యూహెచ్వో అన్నీదేశాలకుపిలుపునిచ్చింది. ఆరోజున ప్రజలందరికీఎయిడ్స్‌పైఅవగాహనకల్పించి ఈ వ్యాధితో పోరా డుతున్న రోగులకు భరోసాకల్పించాలనే ఉద్దేశంతోవివిధకార్యక్రమాలుచేపడుతున్నామని తెలిపారు.ఉపాధ్యాయులువిజయ్‌కుమార్, సురేష్, భాస్కర్,హరిబాబు,రమేష్‌రెడ్డి, శ్రీధర్, వెంక టయ్య, రాజమో హన్, రాజేశ్వరి, సుహాసిని, ప్రసన్న, తహీర తాజిన్,హర్షవర్ధన్,రాజేష్,అబ్దుల్లా,శివ, పాల్గొన్నారు.



# రేపు దువ్వూరులో ఉచిత వైద్య శిబిరం : స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత హాజరు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు రేపు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అమీర్ మెడికల్ షాపు నిర్వాహకులు ఆర్ఎంపీ డాక్టర్ అమీర్ ఒక ప్రతిక్ర ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రేపు ఆదివారము మధ్యాహ్నం 12 గంటల నుంచి దువ్వూరు మసీదు పక్కన గల అమీర్ మెడికల్ షాప్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అమీర్ తెలిపారు. కాన్పులు సంతానలేమి వారికి ప్రత్యేక చికిత్సలు నిర్వహించబడును అని ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రసూతి మరియు శ్రీ వైద్య నిపుణులు సంతానలేమి ల్యాపరోస్కోపి నిపుణులు డాక్టర్ డి. కవిత హాజరవుతున్నట్లు మెడికల్ షాపు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు వచ్చే బిపి షుగర్ థైరాయిడ్, స్త్రీలలో గర్భసంచి గడ్డలు, నడుము నొప్పి, నెలసరి సమస్యలు తదితర స్త్రీల సమస్యలను చూడబడునని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అమీర్ తెలిపారు.

# ఎమ్మెల్యే నవాజ్ బాషాపై చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదు

## విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి - ది మదనపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల హితవు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ పార్కింగ్ స్థలంపై తాము చట్టబద్ధంగా ముందుకెళ్లడం జరుగుతోందని మునిసిపల్ వైస్ చైర్మన్,లారీ ఓనర్ జింకా చలపతి,అసోసియేషన్ కార్యదర్శి శంకర్ రెడ్డి,కోశాధికారి సుధాకర్ నాయుడులు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు మదనపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషాపై వచ్చిన విమర్శలను ఖండించారు.అలాగే ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అల్ ఇండియా లారీ అసోసియేషన్ తో కలసి ఎంతవరకైనా ముందుకు వెళ్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ లారీ ఓనర్ జింక చలపతి మాట్లాడుతూ మదనపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ సంబంధించి నియోజకవర్గ ఎమ్మెల్యేని అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు.మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ నందు సుమారు 700 లారీలు ఉన్నాయని వాటిని పట్టణంలో రోడ్ల పక్కన,ఖాళీ స్థలాల్లో, పార్కింగ్ చేయటం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు, దొంగతనాలతోపాటు పోలీసుల నుంచి ఇబ్బందులు, అపరాధ రుసుము చెల్లించాల్సి రావడంతో అధ్యక్షులైన ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్నవించి పార్కింగ్ కు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో ఆయన స్పందించి చట్టబద్ధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. అసోసియేషన్ లో సుమారు 1000 మంది లారీ ఓనర్లు సభ్యులుగా ఉన్నారని, దీర్ఘకాలంగా అసోసియేషన్ కు పార్కింగ్ స్థలం సమస్యగా కొనసాగుతోందని గుర్తుచేశారు.ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి జిల్లా కలెక్టర్,ఆర్డీవో, తాహసిల్దార్,ఆర్టీవోతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో వారు స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలన ఇంకా కొనసాగుతుంద'న్నారు.స్థలం గుర్తించిన అ స్థలానికి మార్కెట్ వాల్యూ చెల్లిస్తేనే అసోసియేషన్ కు ఇచ్చే విధంగా కేటాయింపు జరుగుతుందని వివరించారు. ఇందు కోసం పుంగనూరు రోడ్డు లో సర్వే నెంబర్ 747/1లో ఒక ఎకరా 83 సెంట్లు గుర్తించారన్నారు.లారీ అసోసి యేషన్ కు అనుబంధంగా సుమారు 60 వేల మంది జీవనాధారం ముడిపడి ఉందని చెప్పారు.కావున ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని ఎమ్మెల్యేపై చేసిన విమర్శలను వెనక్కి తీసుకోవవాలని డిమాండ్ చేశారు.అసోసియేషన్ కార్యదర్శిశంకర్‌రెడ్డి,కోశాధికారి సుధాకర్ నాయుడులు మాట్లాడుతూ మదనపల్లెలో లారీలు పార్కింగ్ చేసుకోవటానికి స్థలాన్ని కేటాయించాలని తామంతా తమ అసోసియేషన్ అధ్యక్షులైన ఎమ్మెల్యేని కలిసి విజ్ఞప్తి చేస్తేనే ఆయన స్పందించి స్థలం కేటాయించే విధంగా చట్టప్రకారం నిబంధనలకు లోబడి పరిశీలించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.దీంతో జిల్లా కలెక్టర్,ఆర్డీఓ,ఆర్టిఓ, మండల తహసీల్దార్లు అనువైన స్థలం కోసం పరిశీలించి వెళ్లడం జరిగిందన్నారు.అయితే అసోసియేషన్ కు స్థలం కేటాయింపు విషయంలో ఇంకా అనుమతి రాలేదని,కేవలం వ్యక్తిగత కక్షతోనే విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.వలసపల్లెకు చెందిన ఇద్దరు వ్యక్తులు రూ.50 లక్షలు డిమాండ్ చేశారని,ఆ మొత్తం ఇస్తే సమస్య లేకుండా చేస్తామని చెప్పడంతో అంత ఆర్థిక స్తోమత తమకు లేదనడంతో కక్షసాధింపు చర్యలుకు పూనుకున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కలిమ్,ప్రసాద్ రెడ్డి,షౌకత్,అలీ,ఆన్సర్, హాసన్ బాషాతోపాటు లారీ ఓనర్లు పాల్గొన్నారు.

# నేడు అయ్యప్ప మండల పూజ

## భక్తులు కార్యక్రమాలను జయప్రదం చేయండి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం 38వ అయ్యప్ప మండల పూజ కార్యక్రమాలు నిర్వహిం చబడును అని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని అయ్యప్ప భక్త మండలి పిలుపునిచ్చారు. ప్రతి ఏటా కార్తీక్ మాసాన్ని పురస్కరిం చుకుని అయ్యప్ప మాల ధారణ ధరించిన భక్తాదులు అందరూ మండల రోజులపాటు మాల ధరించి కటోర దీక్షల అనంతరం మండల పూజా కార్యక్రమాలను విధిగా నిర్వహించి అనంతరం శబరిమల యాత్ర నిర్వహించవలసిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం లాగా నేడు 38వ అయ్యప్ప మండల పూజా కార్యక్ర మాలను అయ్యప్ప భక్తమండలి నిర్వహించబోతుందని వీటిలో భాగంగా ఉదయాస్తమాన అయ్యప్ప స్వామికి విశేష పూజలు భజన కార్యక్రమాలు పడిపూజ అన్నదాన కార్యక్రమాలు అనంతరం గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించబడునని వీటిలో భాగంగానే ప్రత్యేకంగా కేరళ మంగళ వాయిద్యాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించబోయే ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమా విజయవంతానికి కృషి చేసి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు

# చంద్రబాబుతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శుక్రవారంనాడు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజక వర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు శ్రీవారి దర్శనం అనంతరం బాబుతో కలసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల ఇంచార్జీలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు పన్నుల భారం పెరిగినయి తప్ప రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు లాంటి సౌకర్యాలు మౌలిక వసతులు, దారుణంగా ఉన్నాయి

## రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్‌గా మారి 10 సంవత్సరాలు అవుతున్నా ప్రజలకు పన్నుల భారం పెరిగినయి తప్ప రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు లాంటి సౌకర్యాలు మౌలిక వసతులు, దారుణంగా ఉన్నాయని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు. ఈరోజు మైదుకూరు పట్టణంలోనీ, మున్సిపల్ లోని కాలనీలలో, గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొనుచున్న ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.సమస్యలు 1. మైదుకూరు పట్టణంలోని ప్రధాన రోడ్లు అయినా కడప రోడ్డు నంద్యాల రోడ్డు లలో డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలు తొలగించి తారు రోడ్డు నుండి డ్రైనేజీల వరకు ఉన్న మట్టిని తొలగించి దుమ్ముధూళినుండి ప్రజలను కాపాడాలి. 2. పట్టణంలోని చికెన్, మటన్ వ్యాపారుల వేస్టేజ్ నీ పట్టణంలోని ప్రధాన రోడ్ల పైన డ్రైనేజీ కాలువలలో వేయకుండా చూడాలి. 3 కాలనీలలో గ్రామాలలోనూతన రోడ్లు అలాగే పాత రోడ్ల, డ్రైనేజీల మరమ్మతులు చేపట్టాలి. 4. మైదుకూరు మున్సిపల్ ప్రజల కొరకు పార్కును ఏర్పాటు చేయాలి. 5. పట్టణంలోని ప్రధాన రోడ్లమీద ఉన్న వ్యాపారులు తమ అంగళ్లలోని మట్టిని , కసువుని,వేస్టేజ్ని ప్రధాన రోడ్లమీద వేయకుండా చూడాలి. పై సమస్యలపై మున్సిపల్ అధికారులు ,పాలకవర్గాలు స్పందించకపోతే రైతు సేవాసమితి ఇతర ప్రజాసంఘాలను ,సామాజిక కార్యకర్తలను సమీకరించి దశల వారి ఉద్యమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.పై కార్యక్రమంలో ఏవి. రమణ తో పాటు రైతు సేవా సమితి పట్టణ నాయకులు రామ్మోహన్, పుష్పరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరాకు 70 మొక్కలు వితరణ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం బొజ్జవారి పల్లి సచివాలయంలోని బంగ్లామిట్ట ఎస్టీ కాలనీ వాసులకు 10 సంవత్సరాల క్రితం అసైన్మెంట్ కమిటీ ద్వారా ఒక్కొక్కరికి ఒక ఎకరా చొప్పున 105 ఎకరాలు బూ పంపిణీ చేశారు .ఆ భూమిని సాగులోకి తేవడానికి ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు 70 మొక్కలు చొప్పున మంజూరు చేసారు.శుక్రవారం ఉపాధి హామీ స్టేట్ డైరెక్టర్ చిన్న తాతయ్య బంగ్లామిట్ట గ్రామానికి వెళ్లి అక్కడ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, స్థానిక సర్పంచ్ సుబ్బయ్య, ఎక్స్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం,ద్వోమా ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి,ఏ పి ఓ ఉమా మహేశ్వర రావు,మండల ఉపాధి హామీ అధికారులు వెలుగు ఏసీ నిరంజన్ ,వై డి పి,ఏపీఎం రామచంద్రయ్య సీసీలు పకృతి వ్యవసాయ అధికారులు ఉష పంచాయతీ సెక్రెటరీ ,వీఆర్వో, సచివాలయం అధికారులు, వైఎస్ఆర్సిపి గిరిజన నాయకులు చంద్రయ్య ,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కె.పి ఉల్లి శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి: ఏపీ రైతు సంఘం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలో కేపీ ఉల్లి శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏ.పి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. భాస్కర్, భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి.శివరామ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌగోళికంగా ఇతర దేశాలలో సైతం కేపీ ఉల్లి దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టడమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఉపయోగపడుతుందని, మైదుకూరు నియోజకవర్గంలో దాదాపు 600 ఎకరాలకు పైగా కేపీ ఉల్లి పండించడం జరిగిందని వెంటనే ప్రభుత్వం కొలువు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఎగుమతి సుఖాన్ని రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు. రైతు సంఘాలు, రైతుల ఉద్యమాల ఫలితంగా ప్రతి సంవత్సరం తాత్కా లికంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులు దళారీల చేతిలో మోసపోతున్నారని,అలాకాకుండాశాశ్వతకొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వారు తెలియజేశారు. వ్యవసాయ కార్మికసంఘంరాష్ట్రకౌన్సిల్‌సభ్యులుబి.వి. శ్రీనివాసులు,ఏ.పి.రైతుసంఘంజిల్లాఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, ఏ.పీ. రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు బంగారు కొండయ్య, కంచంనారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్పస్వామి దేవాలయంలో లక్షార్చన

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పెన్నానదీ తీరంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు నామా రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అయ్యప్పస్వామి లక్షార్చనను నిర్వహించనున్నట్లు ఉపాధ్యక్షుడు వి.ఎన్.మనోహర్ తెలిపారు. శుక్రవారం ఆలయంలో లక్షార్చనకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా లక్షార్చన మహోత్స వాన్ని దాతల, భక్తుల సహాకారంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 40 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేస్తున్నామని, 24 కౌంటర్లలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. 3 టన్నుల పులిహొర, 2 టన్నుల చక్కెర పొంగలి, 2



టన్నుల పెరుగన్నం వండుతున్నామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఉదయం 9 గంటలకు లక్షార్చన మహోత్సవం ప్రారంభమౌతందని, దాదాపు 2వేల మంది అయ్యప్ప దీక్షదారులు పాల్గొంటారని. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ప్రారంభమవుతుందన్నారు. అలాగే మండల దీక్షలో బాగంగా లోకకళ్యాణార్ధం రోజు ధర్మశాస్త్ర హెూమాన్ని నిర్వహిస్తున్నామని. ఈ నెల 12 సాయంత్రం అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులుపాల్గొనిస్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలుస్వీకరించాలనిఆయనకోరారు. కార్యక్రమంలో స్వామిఅయ్యప్పసేవాసంఘంకార్యదర్శి పద్మనాభయ్య, కోశాధికారి వినోద్ కుమార్, కొవ్వూరు రమేష్‌రెడ్డి,మల్లినారాయణతదితరులు పాల్గొన్నారు.

# బహుజనులు ఏకం కండి

## బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిందెల గౌతం

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యాధికార సభ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్దగాళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బహుజనులకు రాజ్యాధికారంతోనే న్యాయం జరుగుతుందని, ఇందుకోసం బహుజనలంతా ఏకమై రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిందెల గౌతం తెలిపారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజనులైన ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఏకం కావలసిన అవ సరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని గెలిపించి ఆదరించాల న్నారు. బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ అన్ని రంగాలలో ఎదగాలని బిఎస్పీ పార్టీ ఆకాంక్షిస్తోందని తెలిపారు. ఇప్పుడున్న రాజకీయ పార్టీలు బహుజనులను ఎదగనివ్వకుండా అణగదుకుతోందని, ఈ విషయా లను బహుజనులు గ్రహించాలన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్ధగాళ్ల ప్రసాద్ మాట్లాడుతూ 80% ఉన్న బహుజనులు ఏకమై మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు యుగంధర్, నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహులు, కన్వీనర్ రమణ, ఇన్చార్జి బాలాజీ, ములకలచెరువు మండల అధ్యక్షుడు షఫీ, బిఎస్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.